# పెద్దలకు మాత్రమే



## సెంటర్ సెన్సేషన్

# స్పందన

### పొట్టిముత్యాల వనజ

> **హెచ్చరిక**
>
> ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి
>
> ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

ఓ! ''మరొక్కసారి!'' చిలిపిగా స్పందన కళ్ళలోకి చూస్తూ—

ఆ సుకంలోంచి పూర్తిగా తేరుకోలేని ఆమె... బెడ్‌పై పడుకునే..

బరువైన రెప్పల్ని పైకెత్తి... అతడి వంక చూసింది— అగ్రీడ్ అన్నట్లు.

అంతే అమాంతం పెనవేసుకుపోయి రాకెట్‌లా దూసుకుపోయాడామెలోకి.

తమకంతో తీగలా అల్లుకుపోయిందతన్ని.

ఆ శృంగార భంగిమని వెంటిలేషన్‌గుండా చూసి— సిగ్గుతో తుర్రుమన్నాయి ఓ పిచ్చుకల జంట.

నిమిషాలు గంటలై పోతున్నా... కాలచక్రం బంతిలా పరుగెడుతున్నా... మదన మందిరంలో మైమరచిపోయున్న ఆ ప్రేమైక జీవులకి తెలీదు ఆఫీసునుండప్పుడే ఆమె భర్త ఇంటిదారి పట్టాడనీ— మరో పావుగంటలో వచ్చేస్తాడనీ...

'నన్నుంమకున్న నీకు నమ్మక ద్రోహం చేస్తానా' అంటూ ఠంగ్ ఠంగ్ మంటూ అయిదుగంటలు కొట్టి గుర్తుచేసింది సమయాన్ని...

ఉలిక్కిపడి వాల్‌క్లాక్ వంక చూసి... లేచి డ్రెస్ చేసుకున్నారు.

''సీయూ డాళింగ్'' అంటూ కారు స్టార్ట్ చేసుకువెళ్ళి పోయాడు

గేటువరకూ వచ్చి చేయి విసిరి ఆర్తిగా అతడ్నే చూస్తూ కనుమరుగయ్యేంతవరకూ అలా నించుండిపోయింది.

అప్పుడే వీధిలోకి ఎంటరైన స్కూటర్ని ఆమె గమనించలేదు. భార్య తనకోసం అభిసారికలా కాచుకునున్నదని అంతదూరం నుంచే చూసిన మహేష్ ఉప్పొంగిపోయాడు.

మల్లెపూలు తేనందుకు తనలో తనే తిట్టుకున్నాడు.

ఎన్నడూ లేంది. ఇవ్వాళ రతీదేవిలా నించున్న స్పందనవేపుచూసి నవ్వుతూ స్కూటరాపాడు.

ఆ వప్పుడికే తిరిగిందతగాడివైపు...

''హు! అంటూ వెళ్ళిపోయింది .... విసవిసమంటూ ఇంట్లోకి.

పొంగుకొచ్చిన ఉత్సాహంపై బిందెడు నీళ్ళు గుమ్మరించి బుస్సున ఆర్పేసినట్లయిందతడి ఆనందం.

''స్పందనా ఈ మధ్య నీ వైఖరే మారిపోయింది. నా నీడనుకూడా — సహించలేని స్థితి కొచ్చేశావ్. వాటీజ్ రీజన్ యూ షుడ్ టెల్ ది ట్రూత్...''

''నథింగ్ డోన్ట్ ప్రైచ్ మేటర్స్!'' విసురుగా వెళ్ళిపోయింది.

ఆఫీసు వర్క్‌తో అలసిపోయిన భర్తకు కనీసం కాఫీ ఇద్దామనే ఇంగితమైనా లేదు.

అందమైన మేనత్త కూతుర్ని చేసుకుంటే రేయి పవలనే మరచి హాపీ లైఫ్‌లో తేలియాడాలనే ఆశతో.... మోజుపడి చేసుకున్నా...

ఇప్పుడేమయ్యిందీ.

బంగారుకత్తితో గొంతు కోసుకున్నట్లయింది.

నీరసంగా సోఫాలో వాలి— కణతలు రుద్దుకోసాగాడు బాధగా.

స్పందన మాత్రం బెడ్‌పై వెల్లకిలా పడుకుని సీలింగ్ ఫ్యాన్ కేసి చూస్తూ— ఆ 'అందగాడి'తో కల్గిన తొలి పరిచయం గుర్తుకు తెచ్చుకుంటూ మురిసి పోసాగింది.

* * *

ఆ రోజు..

''వెల్ కం మేడమ్... ప్లీజ్ వెల్‌కం!''

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.**

స్టయిల్‌గా ఇన్వయిట్ చేస్తున్న ఆ ఆరడుగుల అందగాడ్ని చూస్తూ ... విశాల నయనాలతో చుట్టూ తిలకిస్తూ లోని కదుగు పెదుతూ...

"ప్లీజ్ షోమీ" అంది స్వీట్ వాయిస్‌తో—

తీస్తున్న సేల్స్‌మెన్‌ని పక్కకి పంపి అతడే క్యాష్ కౌంటర్‌నుండి లేచొస్తూ చూపుడు వేలితో చూపిస్తున్న ఆ కేస్‌నుంచి ఓ పెన్‌ చేసి ఆమె ముందుంచాడు.

"హౌమచ్" ఆ సెట్‌ను చూస్తూ అంది.

"ఓన్లీ హండ్రడడన్ ఫిఫ్టీ రూపీస్"

"ప్యాక్ చేసివ్వండి" పర్స్‌లో తలదూర్చింది.

"ఎక్స్‌క్యూజిమీ మేడమ్"

కళ్ళెత్తి చూసింది.

అతడు ఆమె కళ్ళల్లోకే చూస్తూండటంతో క్షణకాలం ఆమె గుండె తీయగా స్పందించసాగింది.

అతడి చూపుల్లోని ఏదో ఆకర్షణ... ఆమె హృదయాన్ని మెత్తగా చిత్తుచేయసాగింది.

ఇది లేటెస్ట్ మోడల్. నిన్ననే వచ్చింది. ఓ కేస్ ఆమె ముందుంచాడు.

"వెరీ ఫైన్!" అంది ఆమె రువుల్ని చూస్తూ.

"ఇఫ్ యూ డోన్ట్‌మైండ్! మీరీ సెట్ ధరించారంటే... భామ్రపియ వెల వెల బోవాల్సిందే మీ ముందు.

ఐసై పోయిందా మాటతో... అది తీసి ప్రక్కనబెట్టుకుంది.

"ఇది వేసుకున్నారనుకోండి!" అంటూ మరోటి ఓ పెన్ చేశాడు.

"ఫెంటాస్టిక్!" అంది ఆ తళతళలను తిలకిస్తూ.

"ఈ సెట్ వేసుకుని మీరలా వెళుతుంటే ఎదురుపడ్డ మాధురీ దీక్షిత్ మూర్ఛబోతూందంటే వమ్మండి!"

"అయితే ఇదికూడా" ఆ పెట్‌తోపాటే పెట్టింది.

"మేడమ్ ఇదీ...!" అంటూ ఓ పెన్‌చేసినట్లు నటిస్తు—


"వద్దులెండి"అంటూ వెనుదిరిగాడు రాక్‌లో పెట్టేందుకు.

"ఎందుకు పెట్టేస్తున్నారు చూపించకుండా... ఎవరైనా రిజర్వ్...?"

"ఊహు! ఈ సెట్ మీరేసుకున్నారనుకోండి పాపం శ్రీదేవి ఏడుస్తుంది."

"వై..."

"నెంబర్ వన్ హీరోయిన్ మీరై పోతారని..."





ఇప్పుడు మీరు నెంబర్ సెన్సేషన్ కథ
మూడవ పేజీ చదువుతున్నారు.

ఆ మాటతో భూమిపైనున్న పాదాలు సొంతంపైకిలేచి గగనతలంలో తేలిపోసాగింది బెలూన్‌లా.

"నమ్మకపోతే... మీరే వేసుకుని చూడండి" అతడి ప్రక్కనే వున్న నిలువెత్తు అద్దాన్ని చూపుతూ అన్నాడు.

శ్రీదేవితో కంపేర్ చేసేప్పటికి ఒక్కసారి పెట్టుకుని చూడాలన్పించింది.

మెడలో వేసుకుని రెండు చేతుల్నీ పైకెత్తి మెడవెనుక భాగాన హుక్ పడక సతమతమవసాగింది.

"ఫర్గిల్‌మీ" అంటూ చనువుగా ముందుకొంగి హుక్‌వేస్తూ ప్రవేలి కొలని ఆమె మెడపై సుతారంగా టచ్ చేశాడు.

ఆ స్పర్శకి... ఆమె తనువంతా అదోలాంటి మత్తుతో వూగిపోతూ...

అతడి పొందుకావాలని ఆమె ప్రతి అంగమూ మారం చేయసాగింది.

ఆగ్రహిస్తుందనుకున్న అతడికి ఆమె అభ్యంతరం చెప్పకపోవడంతో మరికొంత ప్రోసీడవుతూ...

"బ్యూటిఫుల్!" అన్నాడు గుసగుసగా... ఆమెకే విన్పించేలా.

అవన్నీ ప్యాక్ చేయించుకుని బిల్ పే చేసి... సిగ్గుపడుతూ వెళ్ళిపోయింది.

* * *

ఆ మర్నాడు భర్త ఆఫీసుకెళ్ళగానే బ్యాంగిల్స్ కావాలని ఆ షాపుకే వెళ్ళింది.

ఆమెని చూడగానే నవ్వుతూ రిసీవ్ చేసుకుని కూల్ డ్రింక్ తెప్పించాడతడు.

అక్కడున్న కస్టమర్స్ అందరిలోనూ... ఆమెకి స్పెషల్ రెస్పెక్ట్ ఇవ్వడంతో హుందాగా సిప్ చేయసాగింది డ్రింక్‌ని.

కాస్సేపు అతడి పొగడ్తల్ని వింటూ— ఊహు సుందరిలా పోజులిస్తూ బ్యాంగిల్స్ తీసుకుని బిల్ పే చేయబోయింది.

"వద్దండీ" ఫ్రెండ్లీగా ఇస్తున్నాను తీసుకోండి.

"ఫ్రీగా నాకెందుకు?" అంది డబ్బు కౌంటర్‌పై పెడుతూ.

"సో! మీకలాంటి ఫీలింగ్‌వుంటే నేను మీ ఇంటికొస్తాను— మీ అందమైన చేత్తో ఓ కప్పు కాఫీ ఇవ్వండి చాలు.

అప్పుడా కాఫీతో ఈ బ్యాంగిల్స్ ఋణం తీరిపోతుంది— ఓకె!

"ఐ హేవ్ నో అబ్జెక్షన్" అంటూ అడ్రసిచ్చి వెళ్ళిపోయింది.

అలా కాఫీతో మొదలైన ఆ పరిచయం ఆఖరికి అతడి కోర్కెను కాదనలేక బెడ్‌పై నలిగేంతవరకూ వచ్చింది.

* * *

"ఇంట్లో అన్ని విలువైన బంగారు నగలుండగా అశాశ్వతమైన తళుకు బెళుకులకు మోసపోయి ఆ నకిలీ వెందుక్కొంటావ్ చెప్పు" అన్నాడోరోజు మహేష్

ఆ మాటతో బుస్సున త్రాములా లేచిందతడి మీదకి— 'మైండ్ యువర్ ఓన్ బిజినెస్" అంటూ

కామై పోయాడామె కోపాన్ని చూసి. అతడిలోని బాధనెవరికీ

**ఈ పేజీతో**
**సెంటర్ సెన్సేషన్**
**కథ అయిపోతుంది.**
**చదవడం అయిపోగానే**
**(అవసరం అనుకుంటే)**
**దాచేసుకోండి**

చెప్పుకోలేక... మౌనంగా రోజుల్ని నెట్టుకురావడానికి కలవాటుపడ్డాడు

* * *

స్వర్గపుటంచుల్లో విహరించి వెళ్ళబోతూ అమాంతం స్పందనపై కురికి నోటితో ఆమె పెదవులనందుకుని కసికసిగా చిదిపేయసాగాడు

ఆ గాఢ మంథనంలో ఉక్కిరిబిక్కిరై పోసాగిందామె.

మగాడంటే ఇలా రఫ్‌గా రాష్‌గా ఉండాలి. మెత్తగా ముంగిలా ఒదిగి వుండే వాడసలు మగాడేనా? భర్త గుర్తొచ్చి ఛీ అన్పించిదామెకు.

వెళ్ళబోతూ... ఏదో గుర్తొచ్చి నట్లు ఆగి.

"స్పందనా మన షాప్‌కి జ్యూవెల్స్ సప్లయ్ చేసే ఓ జెంటిల్మన్ బాంబేనుండి వస్తున్నాడు.

రేపతడ్ని ఇక్కడికి తీసుకొస్తాను. రోజూ నన్నెలా సుఖపెడ్తూ తృప్తి పరచి పంపుతున్నావో—

అతడ్నీ అలాగే సెక్స్‌లో ముంచెత్తి కొత్త రుచుల్ని చూపించి పిచ్చివాడ్ని చేస్తే—

అప్పుడు మన మడిగిన రేటుకే ఇచ్చేస్తాడు ఐటమ్స్ అన్నీ" వింటున్న స్పందన అపాదమస్తకం వణికిపోసాగింది.

"అంటే నేను 'అలాంటి' దాన్ననుకుంటున్నారా" ఎలాగో గొంతు పెగల్చుకుని అందా మాటని.

"ఏయ్ చెప్పిందానికి తలూపక ఏంటి పెద్ద ప్రతివతలా పోజిస్తున్నావ్" కటువుగా అంటూ అడుగు ముందు కేశాడతడు.

"అయితే మీ హృదయంలో నా స్థానం..."

"స్థానమా ఎంగిలిస్తరాకు లేరుకునే ఊరకుక్కవి.

అందగాడు కనిపిస్తే తోకడూపుకుంటూ ఎగబాకే పిచ్చికుక్కవి. నే చెప్పినట్లు ఆడే అంగడి బొమ్మవి. నీకు స్థానమా! నా హృదయం రెడ్‌లైట్ ఏరియా అనుకున్నావా!

"ఫెళ్!" మని కొరడాతో చరిచినట్లయింది స్పందనకి"

తనకీ ప్రాయశ్చిత్తం కావల్సిందే బంగారం లాంటి భర్త నాదనులుకుని నకిలీ అందాలకు లోనై పతితగా, కులటగా మలకనైపోయిన తనకు కావల్సిందే ఈ శిక్ష!

"మొగుడ్ని కాదని పరాయి మగాళ్ళ పక్కల్లో నిన్ను.... అనంటారేగానీ సంసారి అనరే!

దాచుకునేందుకు పనికిరాని చిల్లి దమ్మిడీకి కొరగాని నకిలీ బంగారానివి. నీ నాటకాలుకట్టిపెట్టి చెప్పింది చెయ్యి అండర్‌స్టాండ్"

"యూ బ్లడీ చీట్ గెట్ అవుట్"

"డు నాట్ బి రాష్' నువ్వే వస్తావ్. నన్నెతుక్కుంటూ— రుచి మరిగిన దానివి కదూ!" వెకిలిగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.


తనుచేసిన ఆ వెధవ పనికి ఆ దుర్మార్గుడికి తన వళ్ళు అప్పగించినందుకు సిగ్గుతో చితికిపోసాగింది.

జీవితమంతా కుమిలి కుమిలి ఏడ్చినా పోయిన శీలం తిరిగి దక్కుతుందా— పడిన ముద్ర చెరిగిపోతుందా!

ఉత్తమోత్తముడైన భర్తపై దురుసుగా ప్రవర్తించిన తను... కనీసం వారి పవిత్ర పాదాల్ని తాకేందుకైనా అర్హతుందా?

స్కూటర్ని స్టాట్‌వేసి అప్పుడే గేట్ తీసుకొస్తున్న భర్తను చూసి పరుగునవెళ్ళి అతడి పాదాలపైవాలిపోయింది స్పందన.

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *



లెస్....

"ప్రతి మగాడి విజయం వెనుక ఓ ఆడది ఉంటుందంటారు. మరి డ్రైవర్ అవసరం లేకుండా తనంతట తాను నడిచే కారుని తయారుచేసిన మీ విజయం వెనుక మీ భార్య పాత్ర ఏమైనా ఉందా?" అడిగారు రిపోర్టర్లు.

"ఉంది. ఓ రోజు కార్లో మా ఆవిడ బేక్ సీట్లో కాకుండా మా డ్రైవర్ ఒళ్ళో కూచోడం చూసిన తర్వాతనే డ్రైవర్ లెస్ కారుని తయారుచేయాలనిపించింది" చెప్పాడు శాస్త్రజ్ఞుడు.

—దుర్గాశేఖర్ (తగరపువలస)



వైరైటీ

హీరో రాజశేఖర్ తనదంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న నటుడిగా ప్రశంసలందుకున్నాడు.

మరోసారి తన ప్రత్యేకతను తెలియచేసే విధంగా — ఒకే చిత్రంలో హీరోగాను, విలన్‌గానూ నటిస్తూ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ చిత్రానికి రాజశేఖర్ సోదరుడు గుణశేఖర్ దర్శకుడు.

—పద్మజ

